ప్రజాశక్తి
గురువారం 13 నవంబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పారిశ్రామిక వేత్తల కొలువుకు సిద్ధం



- నేటి నుంచి 4 రోజులు 'వన్ టు వన్ భేటీలు'
- సమావేశాలు.. శంకుస్థాపనలు
- విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ కేంద్రంగా ఈనెల 14, 15 తేదీల్లో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు నగరం పూర్తిగా ముస్తాబైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం రాత్రి 10 గంటలకు విశాఖ పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. రెండు రోజుల సమ్మిట్ సన్నాహాల్లో భాగంగా రెండు రోజుల ముందే సిఎం విశాఖకు విచ్చేస్తున్నారు. 13వ తేదీకి పలువురు పారిశ్రామిక వేత్తలు విశాఖకు విచ్చేస్తుండడంతో 13 నుంచే కొంతమందితో సిఎం భేటీ కానున్నారు. సమావేశాలు, శంకుస్థాపనలు పలు ప్రారంభోత్సవాల్లో చంద్రబాబు ఈ సందర్భంగా పాల్గొననున్నారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు విశాఖ నుంచే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలుస్తోంది. భాగస్వామ్య సదస్సుకు విచ్చేస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో గురువారం వివిధ రకాల భేటీలు నిర్వహిస్తారు. నోవాటెల్‌లో ఉదయం 'ఇండియా- యూరప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ సస్టెయినబుల్ గ్రోత్‌పై గురువారం ఉదయం ప్రారంభ సెషన్‌లో చంద్రబాబు ప్రసంగిస్తారు. తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ఇదే రోజు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారు. వైజాగ్ ఎకనామిక్ రీజియన్‌పై సిఎం ఆధ్వర్యాన జరిగే కార్యక్రమంలో లోకేష్ తదితరులు పాల్గొనున్నారు. గురువారం చివరగా నెట్‌వర్క్ డిన్నర్‌లో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. రెండు రోజుల సిఐఐ సదస్సుల లక్ష్యం రూ.10లక్షలకోట్లు పెట్టుబడుల సమీకరణగా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

14న సిఐఐ ప్రారంభ సభ....

సిఐఐ-2025 భాగస్వామ్య పెట్టుబడుల సదస్సుకు దేశ ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పియూష్ గోయల్ శుక్రవారం ప్రారంభ సభలో ఉంటారు. ఎఐ ఫర్ వికసిత్ భారత్ సెషన్‌లో సిఎం చంద్రబాబు ప్రత్యేక ప్రసంగం చేయనున్నారు. సదస్సు నుంచే ఎపిలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను ప్రారంభిస్తారు. సింగపూర్‌కు నేరుగా విమాన సర్వీసులపై ఒప్పందం చేసుకోనున్నారు. ఎపి రీ ఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్ 14న

మిగతా 2లో..

14న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ రాక

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : విశాఖలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ రానున్నారు. 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు వాయుమార్గం ద్వారా విశాఖపట్నం చేరుకొని అక్కడ నుండి ఆంధ్రాయూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు వెళ్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఇంజినీరింగ్ గ్రౌండ్‌లో అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 8.55 గంటలకు 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొంటారు. ఉదయం 11.15 గంటలకు బయలుదేరి ఐఎన్ఎస్ డేగ చేరుకుని అక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఈ మేరకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఉప రాష్ట్రపతి సెక్యూరిటీ ఆఫీసర్ సింగ్, జాయింట్ కలెక్టర్, మయూర్ అశోక్, ఇతర ఉన్నత అధికారులు వైవిఎస్‌మూర్తి ఆడిటోరియంలో ఏర్పాట్లపై సమీక్ష చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి

వార్త మెయిన్‌లో...

విశాఖ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న హోంమంత్రి అనిత తదితరులు

డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు : హోంమంత్రి అనిత
▶ వార్త మెయిన్‌లో..

ఎంఎంసిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ
▶ వార్త 2లో..

సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి రామునాయుడు మృతి
▶ వార్త 7లో..

వేతన ఒప్పందం అమలుకు పోర్టు, డాక్ కార్మికుల ధర్నా
▶ వార్త 2లో..

విశాఖలో పటిష్ట భద్రత, ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాశక్తి- ఎంవిపికాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న 30వ భారత పరిశ్రమల సమాఖ్య కోసం నగరంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సదస్సుకు భారత ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు సహా సుమారు 40 దేశాల నుండి 3,000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, భద్రతా ఏర్పాట్లను, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను పర్యవేక్షించారు. దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల కోసం విస్తృతమైన భద్రతా చర్యలు చేపట్టారు. సదస్సు ప్రాంగణం, హెలిపాడ్లు, ప్రతినిధులు బస చేయనున్న హోటళ్ల వద్ద స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌లు, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు

సదస్సు, ప్రముఖుల భద్రత దృష్ట్యా నగర ట్రాఫిక్ పోలీసులు పలు ఆంక్షలు విధించారు. ఈ నెల 12 నుండి 16వ తేదీ వరకు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ జంక్షన్ నుండి మద్దిలపాలెం ఆర్చ్ వరకు సాధారణ వాహనాలకు అనుమతి లేదు. విశాఖ కంటి ఆసుపత్రి జంక్షన్ నుండి సిరిపురం వైపు వచ్చే వాహనాలు శివాజీపాలెం మీదుగా హైవేకు చేరుకోవాలి. సిరిపురం జంక్షన్ నుండి 3వ పట్టణం పోలీస్ స్టేషన్‌వైపు వచ్చే వాహనాలు టైకూన్ జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకుని మాస్క్ జంక్షన్ మీదగా వెళ్లాలి.

హైవే డైవర్షన్

శ్రీకాకుళం, విజయనగరం నుండి అనకాపల్లి వైపు వెళ్లే భారీ వాహనాలు ఆనందపురం జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకుని పెందుర్తి, సబ్బవరం మీదుగా వెళ్లాలి. అనకాపల్లి నుండి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్లే భారీ వాహనాలు లంకెలపాలెం జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకుని సబ్బవరం, పెందుర్తి మీదుగా వెళ్లాలి. వివిఐపిలు ప్రయాణించే రహదారుల్లో, ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్‌ను కొద్దిసేపు నిలుపుదల చేసే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచిం చారు. ప్రజలు సహకరించాల్సిందిగా నగర పోలీసులు కోరారు.

అదాని సిమెంట్ రద్దుకు కౌన్సిల్ తీర్మానం చేయాలి

మేయర్‌కు సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు వినతి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పెదగంట్యాడ వద్ద అదానీ అంబుజా సిమెంట్ కంపెనీ నిర్మాణ ప్రతిపాదనను రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ త్వరలో జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశం ఎజెండాలో పెట్టాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు కోరారు. ఈ మేరకు బుధవారం మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. పెదగంట్యాడ వద్ద జనావాసాల మధ్య సిమెంట్ కంపెనీని నిర్మాణానికి అన్ని ఏర్పాట్లుచేస్తుందని తెలిపారు. అక్టోబర్ 8వ తేదీన నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను వేలాది మంది ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సిమెంట్ కంపెనీ వల్ల గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం ప్రాంతాలు ప్రమాదకరమైన దుమ్ము, ధూళి విష కణాలతో నిండిపోతుందని, మంచినీరు కాలుష్యానికి గురవుతుందని, ప్రజలు ఊపిరితిత్తులు, శ్వాసకోశ, గుండె, చర్మ, కంటి, రక్తహీనత, గర్భ స్రావం, కేన్సర్ వంటి అనేక ప్రాణాపాయ జబ్బులకు గురవుతారని వివరించారు. చుట్టూ ఉన్న కొన్ని వేల నివాస కుటుంబాలు తమ ఇల్లును వదిలి నిర్వాసితులు అయ్యే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. జివిఎంసికి సరఫరాఅయ్యే మంచి నీరు, ఏలేరు కెనాల్, నీటి రిజర్వాయర్లు విష కాలుష్యానికి గురవుతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విశాఖ పౌరుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత జివిఎంసి ప్రజాప్రతినిధుల మీద ఉందని, త్వరలో జరగబోయే జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదిత అదానీ సిమెంట్ కంపెనీని వ్యతిరేకిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసి, కంపెనీ నిర్మాణ ప్రతిపాదనలు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని కోరారు.

మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న గంగారావు

మొదటి పేజీ తరువాయి..

పారిశ్రామిక వేత్తల కొలువుకు సిద్ధం

జరుగనుంది. దీనికి సిఎం ముఖ్య అతిథిగా హాజరవుతారు. విశాఖలో లులూ మాల్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు. శుక్రవారం చివరగా బిజినెస్ టుడే ఇంటర్వ్యూ ఇస్తారు. గాలా డిన్నర్‌కు సిఎం హాజరవుతారు.

15న రెండోరోజు సిఐఐ సదస్సు....

అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో శనివారం సమావేశాలు నిర్వహించనున్నారు. గూగుల్, శ్రీసిటీ, రేమండ్, ఇండోసోల్ వంటి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయి. బ్రెహెయిన్, న్యూజిలాండ్, జపాన్, కెనడా, మెక్సికో ప్రతినిధులతో సిఎం భేటీ అవుతారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, సస్టెయినబుల్ సిటీస్, ఆంధ్రా టూరిజం విజన్ సెషన్లు నోవాటెల్‌లో జరుగనున్నాయి. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన ఎఐ అండ్ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్‌పై ప్రధానమైన చర్చాగోష్ఠి ఉంటుంది. ఇన్వెస్టింగ్ ఫ్రం అబ్రాడ్ ఎన్ఆర్‌టిఎస్ ఫర్ వికసిత్ భారత్‌పై సిఎం సమీక్ష ఉంటుంది. సదస్సులో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా బ్రీఫింగ్ వాలెడిక్టరీ సెషన్ నిర్వహణ మొత్తంగా 100కి పైగా అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశాలు, 30కి పైగా ఒప్పందాలపై సంతకాలు జరుగనున్నాయి. ఎఐ, స్పేస్, గ్రీన్ హైడ్రోజన్, టూరిజం, ఎంఎస్ఎంఇ, ఫైనాన్స్ రంగాలపై కీలక చర్చలు జరుగనున్నాయి. ఏపి బ్రాండ్ ఇమేజ్ పెంచడంతో పాటు భారీ ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సదస్సుల నిర్వహణ ఉంటుందని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన చేసింది.

టెర్రరిజం అంతం చేయాలని నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దేశంలో పేట్రేగిన టెర్రరిజాన్ని అంతం చేయాలని జన జాగరణ సమితి ఆధ్వర్యంలో బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జన జాగరణ సమితి విశాఖ నగర కన్వీనర్ చింతపల్లి సునీల్ కుమార్, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ తాలవలస దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడును తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. గాయపడ్డ బాధితులకు సంఘీభావం తెలిపారు. టెర్రరిజం వల్ల భారతదేశానికి, ప్రపంచ మానవాళికి జరిగే నష్టం గురించి మీడియా, సామాజిక ప్రభావశీలులు, టాలీవుడ్ బాలీవుడ్ ప్రముఖులు ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ దేవర, సురేష్, శ్రీ చైతన్య కళాశాల ఎట రఘు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెజిహెచ్‌కు కుర్చీలు వితరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం ఆటోనగర్‌లో ఉన్న లోటస్ వైర్ లెస్ టెక్నాలజీస్ సంస్థ కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.2.80 లక్షల విలువైన మూడు సీటర్ల కుర్చీలు 40 బుధవారం కెజిహెచ్‌కు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కమల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రతినిధులు సిఎస్ఆర్ ఆఫీసర్ ఎం.జగదీష్, మేనేజింగ్ డైరెక్టర్ కెఎస్ఎంకె.మూర్తి, ప్రగడ వెల్త్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్ కుమార్‌ను కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మాట్లాడుతూ, కెజిహెచ్‌లో పేద రోగులకు ఉపయోగపడే పరికరాలు ఎవరైనా దాతలు ఇవ్వదలచినచో సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ యు.శ్రీహరిలను సంప్రదించాలని కోరారు.

ఎంసిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రా మెడికల్ కళాశాల (ఎఎంసి)లో కొత్తగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో మంత్రి శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాడు ఈ కాలేజీలో విద్యార్థిగా ఉన్న తాను, నేడు ముఖ్య అతిథిగా రావడం గర్వంగా ఉందన్నారు. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని చెప్పారు. రూ.8 కోట్లతో కెజిహెచ్‌లో రెండంతస్తుల నూతన భవనం నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యా దేవి, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, కార్పొరేటర్ అప్పల రత్నం, జనసేన వార్డు అధ్యక్షులు యజ్ఞశ్రీ పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలుకు పోర్టు, డాక్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వేతన ఒప్పందంలో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం పోర్టు ఎఒబి ఎదుట అఖిలపక్షాల ఆధ్వర్యాన పోర్టు, డాక్ కార్మికులు బుధవారం భోజన విరామ సమయంలో ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ, వేతన ఒప్పందంలో పరిష్కారం కాని, ముఖ్యమైన కార్మిక సమస్యలను, వేతన సవరణ ఒప్పందంలోని నిబంధనలు అమలు చేయాలని, 2024 వేతన సవరణ ఒప్పందం ప్రకారం క్లాజులు 10.5, 10.8, 51, 52 సమస్యలను పరిష్కరించడానికి సబ్-కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఎటువంటి పురోగతి కనిపించలేదని తెలిపారు. సబ్-కమిటీ చర్యలు కేవలం 10.8, ప్రొటెక్టెడ్ పే, పర్సనల్ పే వరకే పరిమితం కావడం, అత్యంత ముఖ్యమైన 10.5 స్టేగ్నేషన్, ఇంక్రిమెంట్, 51, 52 (సాధారణ, పెన్షన్ సంబంధిత అంశాలు) పక్కన పెట్టడం సరికాదని, ఇది వేతన సవరణ ఒప్పందానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేబినెట్ ఆమోదించిన సవరించిన పిఎల్ఆర్ స్కీమ్‌పై ఇంకా సంతకం చేయకుండా వాయిదా వేశారని తెలిపారు. సవరించిన స్కీమ్ ప్రకారం 2021-22 నుండి 2024-25 వరకు బకాయిలు చెల్లించాలని కోరారు. మానవ వనరుల ప్రణాళిక, కోర్, నాన్ కోర్ వర్గీకరణ ఉద్యోగ భద్రతకు తీవ్ర హాని కలిగిస్తుందని, దీనిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిసిఎస్ కాన్సన్ రూల్స్‌ను 2025 ఫైనాన్స్ బిల్ ద్వారా ధ్రువీకరించాలన్నారు. మేజర్ పోర్ట్స్ అథారిటీ సవరణ బిల్లు-2025 సమూహ చర్చల హక్కును దెబ్బతీస్తుందన్నారు. పోర్టుల అదనపు నిధులను ప్రైవేట్ బ్యాంకుల్లో జమ చేయరాదని, పోర్టు ఆసుపత్రులను ఆధునీకరణ పేరుతో ప్రైవేటీకరణ చేయరాదని డిమాండ్ చేశారు. ధర్నాలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు బిసిహెచ్.మసేన్, బి.లక్ష్మణరావు, గణేష్, శంకర్రావు, ఎల్లారావు, సాయి, బాబు, మంగయ్య నాయుడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పోర్టు అండ్ డాక్ కార్మికులు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రుణ అవగాహన

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 14న మెగా వ్యవసాయ రుణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బ్యాంకు అధికారులు ప్రకటించారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాలలో ఉన్న అన్ని శాఖలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయాధారిత వ్యాపారులకు వివిధ రుణ ఉత్పత్తులపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యాంకు అందించే ముఖ్య రుణ ఉత్పత్తులలో సెంట్ కోల్డ్ స్టోరేజ్, సెంట్ పిఎమ్ కుసుమ్, సెంట్ పౌల్ట్రీ, సెంట్ ఎస్‌హెచ్‌జి/ఎస్ఆర్ఎల్ఎం, ఎఐఎఫ్, సెంట్ ఫుడ్ ప్రాసెసింగ్, సీకే సీసీ తదితరాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ప్రధాన రుణ మంజూరు చేసి, అవసరమైన రుణ చెల్లింపులు కూడా చేస్తుందని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ వ్యాపారులు, స్వయంసహాయక సంఘాలు, ఇతర భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని, బ్యాంకు అందించే సదుపాయాలను పొందాలని కోరారు. మరిన్ని వివరాల కోసం, ప్రత్యేక మెగా అగ్రి క్రెడిట్ అవుట్‌రీచ్ క్యాంపెయిన్ ప్రదేశాలైన కాకినాడ జిల్లాలోని రౌతులపూడి శాఖ, సమీపంలోని శాఖలను, టోల్ ఫ్రీ నంబర్ 1800 3030ను సంప్రదించాలని సూచించారు.

'సమత'కు బంగారు పతకం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖలో నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ అంతర కళాశాలల ఆటల పోటీలలో సమత కళాశాల బిబిఎ మొదటి సంవత్సరం విద్యార్థిని వి.అనిత 54 కేజీల బాక్సింగ్ స్త్రీల విభాగంలో బంగారు పతకం సాధించారు. అనిత బంగారు పతకం సాధించడం గర్వ కారణమని కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయరవీంద్ర పేర్కొన్నారు. అనితను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.రామకృష్ణ, బిబిఎ హెచ్ఒడి అభినందించారు.

మార్కెట్లోకి మోటరోలా కొత్త ఫోన్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : మొబైల్ టెక్నాలజీలో మోటరోలా రూ.15 వేల లోపు విభాగంలో సరికొత్త మోటోజి 67 పవర్ స్మార్ట్‌ఫోన్‌ను విశాఖలో విడుదల చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి సంతోష్ మాట్లాడుతూ, ఈ నూతన ఫోన్ సిలికాన్ కార్బన్ టెక్నాలజీతో కూడిన 7000 ఎంఎహెచ్ బ్యాటరీని స్లిమ్ డిజైన్‌లో అందిస్తోందని తెలిపారు. ఇది శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. దీని ప్రత్యేక ప్రారంభ ధర రూ14,999గా ఉందని, ఆన్‌లైన్‌లోనూ, ప్రముఖ రిటైల్ స్టోర్లలోనూ దీని అమ్మకాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

తోపుడు బండ్లు ఆపించడం అన్యాయం

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : పార్టనర్ షిప్ సమ్మిట్ పేరుతో అనేక ప్రాంతాలలో తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల వ్యాపారాలను ప్రభుత్వం ఆపించడం అన్యాయమని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు, తోపుడు బండ్లు, చిల్లర వర్తకుల కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.సింహాచలం పేర్కొన్నారు. సమ్మిట్ పేరుతోను, ముఖ్యమంత్రి విశాఖ పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ వారం, పది రోజులు పాటు తోపుడుబండ్ల కార్మికులను తొలగిస్తూ వారి ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఏ రోజుకు ఆ రోజు చిల్లరవ్యాపారం చేసుకొని వచ్చే ఆదాయంతో జీవించే చిల్లర వర్తకులపై దాడి చేయడం అన్యాయమని పేర్కొన్నారు. చిల్లర వర్తకులను యథావిధిగా వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం ఇవ్వాలని, ఆపిన కాలానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

న్యుమోనియాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: న్యుమోనియా వ్యాధి తీవ్రత, నివారణ ముందస్తు చికిత్సపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెడికవర్ హాస్పిటల్స్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. వెంకోజీపాలెంలోని మెడికవర్ హాస్పిటల్స్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నవంబర్ 12వ తేదీ 'ప్రపంచ న్యుమోనియా దినోత్సవం'గా జరుపుకుంటారని తెలిపారు. న్యుమోనియా అనేది ఊపిరితిత్తులలో బాక్టీరియా, వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాసకోశ వ్యాధి అని వివరించారు. అధిక జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో నొప్పి, అలసట ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యమన్నారు. సాధారణంగా ఈ వ్యాధి వ్యాక్సినేషన్, శుభ్రమైన వాతావరణం, సరైన పోషకాహారంతో నివారించవచ్చని తెలిపారు. ఇది పూర్తిగా నివారించగలిగిన, చికిత్స చేయగలిగిన వ్యాధి అని పేర్కొన్నారు.

శాంసంగ్ కేర్ సేవల విస్తరణ

ప్రజాశక్తి-ఎంవిపికాలనీ: కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తమ ప్రముఖ 'శాంసంగ్‌కేర్' సేవను గృహోపకరణాలకు విస్తరిస్తున్నట్లు శాంసంగ్ ఇండియా, డిజిటల్ అప్లయన్సెస్ వైస్ ప్రెసిడెంట్ గుఫ్రాన్ ఆలం తెలిపారు. విశాఖలో శాంసంగ్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, ఎయిర్ కండిషనర్లు, టీవీల కోసం 1 నుండి 4 ఏళ్ల వారంటీ ప్లాన్లను వినియోగదారులు ఎంచుకోవచ్చని తెలిపారు. శాంసంగ్ కేర్ కింద, 13 వేల మందికి పైగా శాంసంగ్-సర్టిఫైడ్ ఇంజినీర్ల ద్వారా, 2,500కు పైగా సర్వీస్ సెంటర్ల ద్వారా సేవలను పొందవచ్చునని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE CUM MAHILA SESSIONS JUDGE AT VIZIANAGARAM
I.A. No. 3 /2023 in O.S.NO.73/2016

Between:
Sreedharala Rajesh Gupta
. . . Petitioner / Plaintiff.

And:
Smt B. Lakshmi Narasamma and others . . . Respondents./Defendants.

To
The Respondent No.56.
R.56: Theeda Sanyasi Rao, S/o Pydiraju, Hindu, aged 40 years, Flat No. 208 resident of Door No. 36-92-247/3, Srinivasanagar, Kancharapalem, Visakhapatnam.
. . . Proposed Respondent No.56

Please take notice that the above named petitioner/Plaintiff has instituted the above IA. Against you Under Order 1 Rule 10 of C.P.C. for adding of R.1 to R.120 as non-joinder of necessary parties in the above said suit and proceedings and the same is stands posted to **24-11-2025** for your appearance, on that day you are personally or through Advocate attend before the Honourable court at **10.30, A.M** failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

P.SATYANARAYANA MURTHY
PV.S.A. MURTHY,
Advocates.
Visakhapatnam.
Cell : 9440115234

మహారాజశ్రీ 13వ జిల్లా సెషన్స్ మరియు సివిల్ న్యాయమూర్తి : రామచంద్రపురం
OS.No. 18 / 2025

వంగా శ్రీనివాస్, తండ్రి బ్రహ్మాజుడు
పడమర ఖండ్రిక . . . వాది

మరియు:
1. సుంకర వెంకట్రావు, తండ్రి ఆదిమూర్తి డో.నెం. 14-340, లీలాసుందర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్టణం
2. యర్రంశెట్టి లక్ష్మి, భర్త రామచంద్రరావు, అంగర, కపిలేశ్వర పురం మండలం, డా॥అంబేద్కర్ కోనసీమ జిల్లా.
. . . ప్రతివాదులు

ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా, పై నెంబర్ వాజ్యంలో వాది అయిన వంగా శ్రీనివాస్ మీలో 1,2 ప్రతివాదులపై 30-12-2023తేదీన అగ్రిమెంట్ విషయంలో పై నెంబర్ న్యాయస్థానంలో వాజ్యం దాఖలు చేసినారనియు, సదరు వాజ్యంలో మీలో 1వ ప్రతివాది అయిన మీరు కోర్టు వారు సమన్ పంపించినప్పటికి సమన్స్ తీసుకొననందున కోర్టు వారి ఆర్డర్ ప్రకారం తెలియజేయున దేమనగా సదర వాజ్యం **27-11-2025వ** తేదీన వాయిదా అయివున్నదనియు కావున మీలో 1వ ప్రతివాది అయిన మీరు పై నెంబర్ న్యాయస్థానంలో **ఉదయం 10 గంటలకు** మీరు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానే హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచ వలసిందిగా కోరుతున్నాము. లేనిచో కోర్టు ద్వారా పరోక్షంగా ఆర్డర్ ఇవ్వబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

ఎ.సత్యనారాయణాచార్యులు
వాది తరపు అడ్వకేట్
ఆలమూరు, డా॥అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ 13వ జిల్లా సెషన్స్ మరియు సివిల్ న్యాయమూర్తి : రామచంద్రపురం
OS.No. 18 / 2025 I.A.No. 184 / 2025

వంగా శ్రీనివాస్, తండ్రి బ్రహ్మాజుడు
పడమర ఖండ్రిక . . . పిటిషనర్/వాది

మరియు:
1. సుంకర వెంకట్రావు, తండ్రి ఆదిమూర్తి డో.నెం. 14-340, లీలాసుందర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్టణం
2. యర్రంశెట్టి లక్ష్మి, భర్త రామచంద్రరావు, అంగర, కపిలేశ్వర పురం మండలం, డా॥అంబేద్కర్ కోనసీమ జిల్లా.
. . . రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా, పై నెంబర్ వాజ్యంలో వాది అయిన వంగా శ్రీనివాస్ మీలో 1,2 ప్రతివాదులపై 30-12-2023వ తేదీన అగ్రిమెంట్ విషయంలో పై నెంబర్ న్యాయస్థానంలో వాజ్యం పిటిషన్ దాఖలు చేసినారనియు, సదరు వాజ్యంలో మీలో 1వ ప్రతివాది అయిన మీరు కోర్టు ద్వారా సమన్స్ పంపించినప్పటికీ సమన్స్ తీసుకొననందున కోర్టు వారి ఆర్డర్ ప్రకారం తెలియజేయున దేమనగా సదర వాజ్యం **27-11-2025వ** తేదీన వాయిదా అయివున్న దనియు కావున మీలో 1వ ప్రతివాది అయిన మీరు పై నెంబర్ న్యాయస్థానంలో **ఉదయం 10 గంటలకు** మీరు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానే హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలసిందిగా కోరుతున్నాము. లేనిచో కోర్టు ద్వారా పరోక్షంగా ఆర్డర్ ఇవ్వబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

ఎ.సత్యనారాయణాచార్యులు
వాది తరపు అడ్వకేట్
ఆలమూరు, డా॥అంబేద్కర్ కోనసీమ జిల్లా

అలరించిన మాక్ పార్లమెంట్, ఫ్యాషన్‌షో

ఫ్యాషన్ షోలో సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ :మారికవలసలోని గిరిజన సంక్షేమ బాలురు గురుకులం, బాలికల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు బుధవారం సంయుక్తంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్, ఇండియన్ ట్రైబల్ ఫ్యాషన్ షో అలరించింది. మాక్ పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థలో నామినేషన్లు, ఎన్నికలు, సభా చర్చావిధానాలు, నిర్ణయ ప్రక్రియల తదతర అంశాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. అనంతరం ఇండియన్ ట్రైబల్ ఫ్యాషన్‌షోలో విద్యార్థులు భారత గిరిజన తెగల సంప్రదాయ దుస్తులు, కళారూపాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రదర్శనలను నిర్వహించి ఆకట్టుకుని ప్రశంసలందు కున్నారు. ఆకర్షణీయంగా ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. రెండు గురుకులాల ప్రిన్సిపల్స్ ఎల్. శివప్రసాద్, వై. రోజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో డిటిడబ్ల్యుఒ బి.సురేష్ పాల్గొని వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సంభాషణ నైపుణ్యం, సాంస్కృతిక గౌరవ భావం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు.

దుకాణాల బహిరంగ వేలం ఖరారు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పెద్దబజారు వద్ద జివిఎంసి వాణిజ్య సముదాయంలోని 11 దుకాణాలను మూడేళ్ల కాలానికి లీజుకు ఇచ్చేందుకు బుధ వారం జోనల్ కార్యాలయం వద్ద జెడ్‌సి ఒమ్మి అయ్యప్పనాయుడు పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించారు ఎస్‌సి కేటగిరీకి ఒకటి, మిగిలినవి జనరల్ కేటగిరీకి కేటాయించి, వేలంలో అధికమొత్తానికి పాటపాడిన వారికి కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేటాయించారు.

పేదోడి సొంతింటి కల సాకారమే లక్ష్యం

ప్రజాశక్తి -సీతమ్మధార: పేదోడి సొంతింటి కల సాకారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీతంపేటలోని పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 21మంది లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేశారు. స్తున్నట్టు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకష్ణ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇఇ వివి.నాయుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, జనసేన నేతలు శివప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు కందుల నాగరాజు, జికె, తెలుగు లక్ష్మి, నీలం రాజు, డాక్టర్ మ్రరివేముల శ్రీనివాస్, నారా నాగేశ్వరావు, మాన్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో ఇళ్ల మంజూరు పత్రాలను ఇస్తున్న మంత్రి స్వామి, ఎంపీ, ఎమ్మెల్యేలు

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోఎన్టీఆర్ ఇళ్ల గృహప్రవేశాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డిఎస్‌బివి స్వామి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించి, లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకేరోజు 3 లక్షల ఇళ్ళ గహ ప్రవేశాలు చారిత్రకఘటన అన్నారు. . పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైద్యకాలేజీలపై వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు కెరమణ, నేతలు కె.దామోదరరావు, కె.నగేష్‌కుమార్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె లీలావతి, వి నందిని పాల్గొన్నారు.

గాజువాక: పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు అన్నారు. గాజువాక జోనల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరుపత్రాలను అందజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జెడ్‌సి శేషాద్రి, ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావు,కరణం రెడ్డి నర్సింగరావు, ప్రసాదుల శ్రీను, పల్లా శ్రీనివాసరావు, పాల్గొన్నారు..

టిడిపి బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -గోపాలపట్నం: గోపాలపట్నంలోని విశాఖ పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి వార్డ్ క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్ కమిటీల ప్రమాణ స్వీకారం ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో జరిగింది. కమిటీ సభ్యులకు గణబాబు శుభాకాంక్షలు తెలిపి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుయువత నేత మౌర్యసింహ్, కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న పాల్గొన్నారు

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

IN THE COURT OF THE 8TH ADDL. DISTRICT AND SESSIONS JUDGE CUM SPECIAL JUDGE FOR TRIAL OF OFFENCE AGAINST WOMEN: RAJAMAHENDRAVARAM

I.A.NO.440 of 2023
O.S.No.33 of 2021

Between:
Marella Sai Sirisha
...Petitioner/ Plaintiff
AND
Iduri Venkata Ramakrishna Mohan Rao and others
...Respondents/ Defendants

Respondent Nos. 2, 6 & 7

R-2: Iduri Paparao, S/o Venkata Ramakrishna Mohanarao, Hindu, aged 69 years, retired employee, Plot No.75, Golden palms, Ameenpur, Patancheruvu, Medak District-502032, Telangana State.

R-6: Smt. Varigonda Subbalakshmi, W/o Srirama Murthy, Hindu, aged 63 years, House-wife, D.No.31-5-10/1/7, Road No.7, TMR Maruthi Habitat, Sathavahana Nagar, Kurmannapalem, Visakhapatnam- 530046.

R-7: Smt. Kaligotla Dhanalakshmi, W/o Gangarao, Hindu, aged 61 years, Employee, resident of coconut grove, Lotus-401 block, Mayuri Nagar, Miyapur, Hyderabad-500049, Telangana State.

Whereas the above named petitioner filed the above I.A.No.440 of 2023 in O.S.No.33 of 2021 to set aside the dismissal order dt.13-02-2023 and restore the suit. The case stands posted to **03-12-2025** for appearance of respondent Nos. 2, 6, and 7 **at 10.30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR, ADVOCATE
#78-10-10, Syamala Nagar
RAJAHMUNDRY, Cell:9949570440

భాష, ఉచ్ఛారణలో మెలకువలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు కొండపేట భవిత కేంద్రంలో 30 మంది వికలాంగ పిల్లలకు భాష, ఉచ్ఛారణ వృద్ధికి స్పీచ్ థెరపిస్ట్ బాలేశ్వరి బుధవారం అవగాహన కల్పించారు. ఎంఇఒ ఎం.శివరాణి, ఐఇఆర్‌పిలు, కె జియాకుమారి, పార్వతి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ పాల్గొన్నారు

IN THE HONOURABLE COURT OF THE II ADDL DISTRICT JUDGE AT VISAKHAPTNAM
G.O.P. 21/2025

Between:
Banda Lakshmi, W/o. late Banda Apparao, Hindu, aged 60 years, R/o. 48-15-18/1, Ashok Nagar, Near Meena Plastic Work, Asilametta Down, Visakhapatnam.
. . . Petitioner

And:
Nil . . . Respondent

GENERAL PUBLIC NOTICE

It is hereby called upon the General public that the Petitioner Smt. Banda Lakshmi, W/o. late Banda Apparao is the mother of late Sri. Banda Srinu, S/o. late Banda Apparao who died on 31-12-2023 leaving behind the Petitioner and his son Banda Meethesh as his legal heirs. The Petitioner filed the above GOP to Declare the Petitioner is as a Guardian of Banda Meethesh, S/o. late Banda Srinu his Date of Birth is 14-07-2010, and Aadhar No.4552 7888 3361 for such other relief or reliefs as the Honourable Court deems fit and proper under the circumstances of the case. The above matter stand posted to 21-11-2025. It is hereby called upon the PUBLIC IN GENERAL that if any individual having objections regarding the Declare the Petitioner as a Guardian of Banda Meethesh, S/o. late Banda Srinu in favour of the Petitioner, they can appear in the above court on **21-11-2025 at 10:30AM** and on the above date o hearing and submit their objections if any and if there is no objections, the abov matter will be decided according to law.

(BY THE ORDER OF THE HONOURABLE II ADDIL DISTRICT JUDGE AT VISAKHAPATNAM)
V.SATYANARAYANA SASTRY
Advocate, Dwaraka Nagar,
Visakhapatnam,
Cell No. 98491 70535

సుబ్రహ్మణ్య షష్టి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గోపాలపట్నం :స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఈనెల 27న నిర్వహించే సుబ్రహ్మణ్య షష్టి వేడుక వాల్‌పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే పి.గణబాబు ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు బుద్ధ శివాజీ, గండ్రేడి పెదబాబు, ఆయతంశెట్టి కోటి, చందన గాంధి, నరిపిన్ని సత్తిరాజు, మూర్తి పట్నాయక్, దాడి రమేష్‌నాయుడు, బొడ్డేటి విజయ్, నవీన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పలుచోట్ల ఉచిత కంటి వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు మెయిన్‌రోడ్డులోని వాణిజ్య సముదాయం ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మధురవాడ నియో విజన్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు, సిబ్బంది పవన్, మధు, జ్ఞానేశ్వరి పాల్గొని 200 మందికి కంటిపరీక్షలు చేశారు వారిలో 20 మందికి కళ్లద్దాలు అందజేశారు. 30 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో మెడికల్ క్యాంప్ మేనేజర్ సాయికుమార్, టిడిపి నాయకులు గంటా నూకరాజు, గాడు సన్యాసినాయుడు, ఎం సంజీవ్‌కుమార్, జి పోలిరాజు పాల్గొన్నారు

భీమిలిలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

గాజువాక :గంగవరం జెడ్‌పి ఉన్నతపాఠశాలలో అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగవరం పోర్టు సౌజన్యంతో బుధవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా కంటిఅద్దాలు, మందులు అందజేశారు. అదానీ గంగవరం పోర్టు సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత నేత్రవైద్యశిబిరం నిర్వహించామని సంస్థ ప్రతినిధి తెలిపారు.

పెందుర్తి : మండలంలోని చీమలాపల్లిలో గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదోరోజు బుధవారం మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నేత్ర,మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 150మందికి ఉచిత కంటిపరీక్షలు చేసి మందులు అందజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీ మోహనరావు మెడి కవర్ డాక్టర్ ఎస్.తులసి పర్యవేక్షించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు,.గ్రామ సభ్యులు ఎర్నిబాబు, కిషోర్, ప్రకాష్, సంతోష్ ఎర్రయ్య, శ్రీను, సింహాచలం, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి టి..గణపతిరావ్ల పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పెద్దేరు నదిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది వద్ద పెద్దేరు నదిలో మంగళవారం వడ్డాది గ్రామానికి యువకుడు మొగ్గ నాగప్పారావు గల్లంతయ్యాడు. నాగప్పారావు మంగళవారం ఉదయం పెద్దేరు నదిలో చేపల వేటకు వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు, గజ ఈతగాళ్లు పెద్దేరు, తాచేరు నదులలో అప్పారావు కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

కిడ్నీ రాకెట్ వలకు మహిళ బలి

ప్రజాశక్తి- కొమ్మాది: కిడ్నీ రాకెట్ వలకు మారికవలస రాజీవ్‌గృహకల్పకు చెందిన సాడి యమున (29) బలైంది. రూ.8లక్షలకు ఆశబడి కిడ్నీ ఇచ్చేందుకు మధ్యవర్తులతో ఒప్పందం చేసుకున్న బాధితురాలికి . అన్నమయ్య జిల్లా మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రిలో కిడ్నీ ఆపరేషన్ చేస్తుండగా, వికటించి మృత్యువాత పడింది. గుట్టుగా తిరుపతిలో ఖననంచేసేందుకు యత్నించగా, విషయం తెలుసుకున్న మృతురాలి భర్త సూరిబాబు అన్నమయ్య జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గుట్టురట్టయ్యింది. ఇద్దరున నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, మరొకరు పరారీలో ఉన్నారు. పిక్నిక్ అంటూ తీసుకువెళ్లి తమ బిడ్డను బలిగొన్నారని మృతురాలి తల్లిదండ్రులు వాపోతున్నారు.

టిఫిన్ దుకాణం దగ్ధం

ప్రజాశక్తి - ఆనందపురం : మండలంలోని వేములవలస సర్వీస్ రోడ్డులో ఉన్న బసవయ్య టీ స్టాల్, టిఫిన్ దుకాణం మంగళవారం రాత్రి అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. షాపు నిర్వాహకుడు దివి వెంకట గంగాధరుడు తన తండ్రి బసవయ్యతో కలిసి 20ఏళ్లుగా కమలపాకలో దీన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు లాగానే మంగళవారం రాత్రి షాపు మూసివేసి ఇంటికి వెళ్లిన అనంతరం రాత్రి 10 గంటల సమయంలో ప్రమాదవశాత్తు షాపులో మంటలు చెలరేగాయి.దుకాణంలోని గ్రైండర్, ఫ్రిజ్‌తోపాటు 15 రోజుల పాటు సరిపడే టిఫిన్ సామాన్లు, తినుబండారాలు దగ్ధమయ్యాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బుధవారం ఉదయం విఆర్ఒ ప్రేమలతీ ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టం వివరాలను అంచనా వేశారు. సుమారు రూ.3లక్షల నష్టం జరిగిందని బాధితుడు వెంకట గంగాధరుడు ఆవేదన వ్యక్తం చేశారు.

విశాఖ ఇంజనీరింగ్ కళాశాలకు
రీసెర్చి సెంటర్ మంజూరు

అనుమతి పత్రాలను ఇస్తున్న కాలేజీ చైర్మన్ సత్యనారాయణ

ప్రజాశక్తి- వేపగుంట : నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు రీసెర్చ్ సెంటర్‌ను విజయనగరం జెఎన్‌టియు జివి మంజూరు చేసిందని కాలేజీ చైర్మన్ జి.సత్యనారాయణ తెలిపారు. ఎంటెక్ పూర్తి చేసుకున్న మెకానికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులకు స్థానిక కళాశాల అధ్యాపకులు పర్యవేక్షకులుగా పరిశోధనకు అవకాశం కలిగిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు పరిశోధనాకేంద్రం అనుమతి పత్రాలను చైర్మన్ జి.సత్యనారాయణ మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతులు డాక్టర్ డి శాంతారావు, డాక్టర్ బి.జీవనరావు, డాక్టర్ కె తేజస్వినికి అందజేసి అభినందించారుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివి ప్రదీప్‌వర్మ మాట్లాడుతూ. అధ్యాపకులు పరిశోధన చేస్తూ కన్సల్టెన్సీని అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌డి డైరెక్టర్ టి. సత్యనారాయణ .వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి శ్రీకారం

అయ్యప్ప మండపం సందర్శనలో ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని కణమాం గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప మండప భవనాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి కనకమహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఆర్థిక సహాయం అందించారు. స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పలరాము సహకారంతో నిత్య అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు గంటా నూకరాజు, గండ్రెడ్డి స్వామినాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, ఎర్ర రాము, బి.ఆర్.బి. నాయుడు, బలిరెడ్డి మల్లికార్జునరావు, ఆబోతు అప్పలరాము, బుర్లె రమణ, గొలగాని కష్ణ, రాగాని ఆదినారాయణ, మహంతి శివాజీ, చందవరపు కుమార్, ఎర్ర రాజు, బంటు చిన్న పాల్గొన్నారు.

కలుషిత ఆహారంతో అస్వస్థత

పరిస్థితులను పర్యవేక్షించిన డిఎంహెచ్ఒ

వైద్యులు, సిబ్బందికి సూచనలు చేస్తున్న డాక్టర్ జగదీశ్వరరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ఒకటో జోన్, నాలుగోవార్డు చేపలుప్పాడ యుపిహెచ్‌సి, కాపులుప్పాడ సచివాలయం పరిధిలోని కల్లివానిపాలెంలో కలుషిత ఆహారం తినడంతో ఎనిమిది మంది వాంతులు విరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలిసిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆ ప్రాంతాన్ని సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, అయ్యప్పస్వామి పూజలో ఆహారం తీసుకున్న వారిలో ఎనిమిది మంది మంగళవారం వాంతులు, విరేచనాల బారిన పడ్డారన్నారు. ఇద్దరు స్థానికంగానే చికిత్సతో కోలుకోగా, మరొకరు పినాకిల్ ఆసుపత్రిలో వైద్యం పొందారు. గ్రామంలో పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు వైద్యశిబిరం కొనసాగించాలని యుపిహెచ్‌సి వైద్యాధికారి, ఎపిడమిక్ సెల్ ఎంపిహెచ్ఇను ఆదేశించారు. రెండు, మూడు బృందాలుగా గ్రామాల్లో ఇంటింటా సర్వే చేయాలని సూచించారు. గ్రామంలోని తాగునీటి వసరుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపాలని ఆదేశించారు. రక్షితనీటి పథకం ట్యాంకును పరిశీలించాలని డాక్టర్, ఎఎన్ఎంకు సూచించారు. గ్రామంలో పరిస్థితి అదుపులో ఉందని, సాదారణ స్థితికి వచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్యం, క్లోరినేషన్‌పై దృష్టిపెట్టాలని జెడ్‌సి, సిఎంఒహెచ్‌లకు సూచించారు.

25న దుకాణాల బహిరంగ వేలం

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి మూడవ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణాలు, రెడ్డి వీధిలోని కమ్యూనిటీ హాల్ పొందుటకు ఈనెల 25న ఉదయం 11గంటలకు ఆశీలుమెట్ట కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జెడ్‌సి కె.శివప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఎంవిపి కాలనీలోని వాణిజ్య సముదాయంలో 4,10,11,12,13,14,15, 16 నెంబరు గల దుకాణాలు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయంలో 8 , 9 దుకాణాలు, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయంలో 6వ నెంబరు దుకాణం, ఆర్.కె.బీచ్ రోడ్, ఎకో-బజార్ వాణిజ్య సముదాయంలో 2,3 దుకాణాలు, రెల్లివీధిలోని కమ్యూనిటీ హాల్ మూడేళ్లకు గుత్తకు ఇచ్చేందుకు వేలం నిర్వాహిస్తామన్నారు. ఆసక్తిగలవారు పూర్తి వివరాలరకు కార్యాలయ పర్యవేక్షకులను సంప్రదించాలన్నారు.

పిఎసిఎస్‌ల బలోపేతానికి సహకారం

● డిసిసిబి చైర్మన్ కోన తాతారావు

సొసైటీల చైర్మన్లతో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ తాతారావు

ప్రజాశక్తి-ఆనందపురం: వైసిపి హయాంలో నిర్వీర్యమైన పిఎసిఎస్‌ల బలోపేతానికి కృషి చేస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు అన్నారు. బుధవారంభీమిలి నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక సహకార సంఘాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అవసరమైన పంటరుణాలను అందించాలని ఆదేశించారు. పిఎసిఎస్‌లు లాభాలబాట పట్టేందుకు డిసిసిబి నుంచి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. సొసైటీల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. కొన్ని సొసైటీల ఆక్రమిత స్థలాలను ఎమ్మెల్యేల సహకారంతో తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అద్దెభవనాల్లో ఉన్న పిఎసిఎస్‌లకు సొంత భవనాలను నిర్మాణానికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకంటామన్నారు. డిసిసిబి సిఇఒ డివిఎస్.వర్మ, డిజిఎం అశోక్ కుమార్, ఎజిఎం ఎల్.కె.ఎం. నాయుడు, పలుసొసైటీల చైర్మన్లు రౌతు నాగరాజు, గండ్రెడ్డి సోంబాబు, పాండ్రంకి అప్పలరాజు, ఎల్లయ్య, అప్పలనాయుడు, శ్రీరాములు, గణేష్, శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ పద్మనాభం, ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

స్థలమిస్తే భవనాలు నిర్మిస్తాం

పద్మనాభం : పద్మనాభం గ్రామంలో స్థలానికి సమకూరిస్తే పిఎసిఎస్ భవనాన్ని నిర్మిస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు అన్నారు. బుధవారం స్థానిక పిఎసిఎస్‌ను సందర్శించి, సంఘ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాతారావును పిఎసిఎస్ అధ్యక్షులు ఎం అప్పలనాయుడు శాలువాతో సన్మానించి అభినందించారు అనంతరం కుంతి మాధవస్వామిని తాతారావు దర్శించుకున్నారు. పద్మనాభం ఎంపిటిసి కె.లక్ష్మీ నాయుడు మాధవ స్వామి చిత్రపటాన్ని అందించారు. సొసైటీ డైరెక్టర్లు రమణ, సిఇఒ వెంకటేశ్వరరావు ఉన్నారు.

బండ్లమూడి దళితులపై దాడి దుర్మార్గం : కెవిపిఎస్

ప్రజాశక్తి- గాజువాక : ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దళితులపై అగ్రవర్ణాల దాడి దుర్మార్గమని కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల సుబ్బన్న గాజువాక డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమాదుల గణేష్ ఖండించారు. మాదిగల పొలంలో అగ్రవర్ణాలకు చెందిన గొర్రెలు మేపడంపై ప్రశ్నించగా, దురుసుగా వ్యవహరించడంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, దళితులను కులంపేరుతో దూషించడంతోపాటు పాశవికంగా దాడి చేయడం సరికాదన్నారు. బుధవారం కెవిపిఎస్ గాజువాక డివిజన్ కమిటీ అధ్యక్షులు సరోజినమ్మ అధ్యక్షతన సమావేశంలో మాట్లాడుతూ, ఘటనపై కేసు నమోదు చేసినా నిందితులపై చర్యల్లో జాప్యం తగదన్నారు. తక్షణమే తగు నిందితులను అరెస్ట్ చేయడంతోపాటు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మాన్యుయేల్, గాజువాక డివిజన్ ఉపాధ్యక్షులు గొలగాని అప్పారావు పాల్గొన్నారు.

పెన్‌స్టేట్ వర్సిటీ బృందం గీతం సందర్శన

గీతం వర్సిటీ సందర్శనలో పెన్‌స్టేట్ వర్సిటీ ప్రతినిధులు

ప్రజాశక్తి -మధురవాడ : అమెరికాలోని ప్రముఖ పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం అకడమిక్ నిపుణుల బృందం బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం అడ్మిషన్ల అసోసియేట్ డైరక్టర్ అమందా ఎల్ మోర్, గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ కోఆర్డినేటర్ ఎండీ మొనిహాన్, మార్కెటింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రే.వెంకటరామన్ గీతంలోని పలు విభాగాలను సందర్శించారు. అనంతరం గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావుతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరుల్లోని గీతం ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. బోధన, పరిశోధన అంశాలలో పరస్పర సహకారంతోపాటు ఉమ్మడిగా పిజి, యుజి కోర్సులను ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విభాగాలలో అందించడానికి రెండు విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు ఉపయోగ పడగలవన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో గీతం అదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ రవికాంత్ పాల్గొన్నారు.

డైట్‌ను సందర్శించిన సమగ్రశిక్ష ఉన్నతాధికారి

ప్రజాశక్తి-మునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌ను సమగ్ర శిక్ష ఉన్నతాధికారి విఎం మస్తానయ్య బుధవారం సందర్శించారు డైట్‌లో జరుగుతున్న పురోగతిని ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్, అధ్యాపకులతో సమీక్షించారు. చాత్రోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు కాలేజీ ఆఫ్ ఎక్సెలెన్స్ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు

ప్రజాశక్తి -మధురవాడ :జివిఎంసి ఏడోవార్డు మల్లయ్య పాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జగదాభిరామ కనస్ట్రక్షన్స్ అధినేత, భీమిలి మండల జనసేన అధ్యక్షులు నక్క శ్రీధర్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను బుధవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో బివి కృష్ణయ్య, నాగోతి నరసింహ నాయుడు, గోర్లు సంతోషి నాయుడు, పోతిన అనురాధ, కొల్లి శంకర్, గంగన్న, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు మెట్లు ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం గుడివాడ పంచాయతీ ఎరుసుపేట గ్రామంలో పునర్నిర్మించిన వాటర్ ట్యాంకు మెట్లును సర్పంచ్ చిల్ల జమున బుధవారం ప్రారంభించారు. ఈ వాటర్‌ట్యాంకు మెట్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో దివిస్ యాజమాన్యం చొరవ చూపి రూ. 4.50 లక్షల సిఎస్ఆర్ నిధులతో మెట్లుతోపాటు రెయిలింగ్ నిర్మించారు. దివీస్ సంస్థకు గ్రామప్రజల తరపున సర్పంచ్ జమున ధన్యవాదాలు తెలిపారు. దివీస్ సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

రొమ్ము కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో కేన్సర్ సెంటర్‌లో రొమ్ము కేన్సర్ అవగాహనకు చెక్-ఓలెట్ అనే నూతన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మహిళలు స్వీయ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ సందర్భంగా అపోలో అంకాలజిస్టులు మాట్లాడుతూ భారతీయ మహిళల్లో కొత్త కేన్సర్ కేసులలో 13.5 శాతం, మొత్తం క్యాన్సర్ మరణాలలో 10.6 శాతం రొమ్ము కేన్సర్ కారణంగా సంభవిస్తున్నాయన్నారు. 30 నుంచి 69 వయస్సు గల మహిళల్లో కేవలం 1.6 శాతం మంది మాత్రమే స్క్రీనింగ్ చేయించుకుంటున్నారన్నారు. చెక్-ఓలెట్ కార్యక్రమం ద్వారా మహిళలు రొమ్ము స్వీయ పరీక్షను నెలవారీ అలవాటుగా మార్చుకునేలా అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అపోలో క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డాక్టర్ సుమన్ దాస్, డాక్టర్ ప్రదీప్ వెంట్రపాటి, డాక్టర్ ఆదిత్య నారాయణ్, డాక్టర్ చంద్ర కళ్యాణ్ పాల్గొన్నారు.

14 నుంచి సదరం స్లాట్ బుకింగ్

ప్రజాశక్తి -భీమునిపట్నం : వైకల్య నిర్ధారణకు ఈనెల 14 నుంచి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించనున్నట్లు ఎంఇఒ-1 ఎం శివ.రాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. నవంబర్, డిసెంబర్ రెండు నెలలకు సదరం స్లాట్ బుకింగ్‌ను సమీపంలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో చేసుకోవచ్చని తెలిపారు ఏరియా ఆస్పత్రిలో శారీరక, దృష్టి వైకల్యం ఉన్న వారికి వైకల్యనిర్ధారణ సర్టిఫికెట్లను జారీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళల బాక్సింగ్ ఓవరాల్ ఛాంపియన్ బుల్లయ్య కాలేజీ

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎయు అంతర్ కళాశాలల మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. 48 కేజీల విభాగంలో బిఎ సెకెండియర్ విద్యార్థిని హీనా, 51 కేజీల విభాగంలో ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థిని మల్లిక బంగారు పతకాలను, 54 కేజీల విభాగంలో బీకాం సెకెండియర్ విద్యార్థిని సౌజన్య కాంస్య పతకాన్ని, 57 కేజీల విభాగంలో బిఎ ఫైనలియర్ విద్యార్థిని ఆర్షిత రజత పతకాన్ని సాధించడంతో బుల్లయ్య కళాశాల ఓవరాల్ టీం ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. మల్లిక బెస్ట్ బాక్సర్ అవార్డును గెలుచుకుంది. విద్యార్థులనుకళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిఎస్‌కె చక్రవర్తి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.దీపక్‌చౌదరి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై. శ్రీనివాసరావు, పీడీ డాక్టర్ బిఆర్.స్ లక్ష్మణ రెడ్డి పాల్గొన్నారు.

రామునాయుడుకు ఘననివాళి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస లేబర్ యూనియన్ నాయకుల్ గుజ్జు రామనాయుడు 41వ వర్ధంతిని గుడివాడ గ్రామంలో ఎఐటియుసి ప్రధానకార్యదర్శి కొండపు ఈశ్వరరావు అధ్యక్షత నిర్వహించారు. .రామునాయుడు విగ్రహానికి ఎఐటియుసి రాష్ట్ర నాయకులు యూనియన్ ప్రెసిడెంట్ పడాల రమణ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుడివాడ గ్రామానికి, చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల హక్లుకు రామునాయుడు చేసిన పోరాటాలు, సేవలు కొనియాడారు. సిపిఐ సీనియర్ నాయకులు చిల్ల నరసింహ మాట్లాడుతూ కార్మికులు, ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసి జైలు జీవితాన్ని అనుభవించారని, పివిజి.రాజు మీద పోటీచేసి గుడివాడ పంచాయతీలో సత్తా చాటారన్నారు.కార్యక్రమంలో నాయకులు గుజ్జు ఎర్రయ్య, చిల్ల అప్పలరెడ్డి, చిల్ల రాం, పైడి వెంకటరెడ్డి పాల్గొన్నారు

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- తగరపువలస : తగరపువలస జంక్షన్ వద్ద కొండపేటలో తన మామయ్య పరిమి శివరామకృష్ణారావు వర్థంతి సందర్భంగా జివిఎంసి ఒకటోవార్డు జనసేన అధ్యక్షుడు పరిమి భువనేశ్వరి 120 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు జనసేన యువ నాయకులు పరిమి ప్రీతంకృష్ణ, వంశీరాజు, ప్రేమ్, వీణ్, కార్తీక్, చరణ్, రాజేష్, వాసు, రాకేష్‌గుప్తా, విజయ్, ప్రకాష్ పాల్గొన్నారు.

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రాము

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చుతాపురంలో బుధవారం ముఠా కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. సామాజిక భద్రత సౌకర్యాలు, కార్మికుల హక్కులు కాలరాసే విధంగా లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని తెలిపారు. దేశంలో కనీస వేతనాలకు, సంక్షేమ కార్యక్రమాలకు నోచుకోని కార్మికులు పోరాటాల్లో రావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 4న లక్ష మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ కె.సోమునాయుడు, ముఠా కార్మిక సంఘ నాయకులు తాతారావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రాము

తెలుగు రైతు మండల అధ్యక్షునిగా పాతాళ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : తెలుగు రైతు మండల అధ్యక్షుడిగా బుచ్చయ్యపేట మాజీ ఎంపీటీసీ పాతాళ రమణ ఎన్నికయ్యారు. పార్టీ శ్రేణుల ఏకాభిప్రాయంతో రమణ పేరును ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు బుధవారం ప్రకటించారు. తెలుగు మహిళ మండల అధ్యక్షురాలుగా బుచ్చయ్యపేట సర్పంచ్ సుంకర లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాజు, టిడిపి నాయకులు గేదెల సత్యనారాయణ, ఎంవివి సత్యనారాయణ, జి కోటేశ్వరరావు, డొంకిన అప్పలనాయుడు, వియ్యపు అప్పారావు, కోరుకొండ రవికుమార్ తదితరులు వీరిని అభినందించారు.

కుళాయిలకు మరమ్మతులు

ప్రజాశక్తి-యలమంచిలి : మున్సిపాలిటీ పరిధి శేషుకొండ కాలనీలో కుళాయిలకు కమిషనర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యాన బుధవారం మరమ్మతులు చేపట్టారు. శేషుకొండ కాలనీలో ట్యాప్‌లు లేని కుళాయిల ద్వారా నీరు వృధాగా రోడ్డుమీద పారుతుండడంతో బుధవారం రామనగర్‌కు చెందిన జనసేన కార్యకర్త ఉదయకుమార్ కమిసనర్ ప్రసాదరాజుకు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించి కులాయికు మరమ్మతులు చేయించి నీటి వృధాను అరికట్టారు. మరమ్మతులు చేయించిన అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి సుబ్బారావుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని గాలి భీమవరం పంచాయతీ శివారు సున్నం పట్టీలు, జాగరవానిపాలెం, పల్లవాని పాలెం గ్రామాల వద్ద రింగు రోడ్డు ఇటీవల పడిన వర్షాలకు గుంతల పడడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో జనసేన సీనియర్ నాయకులు, రాష్ట్ర కనీస వేతనాల మండలి డైరెక్టర్ బలిరెడ్డి అప్పారావు తన సొంత నిధులతో ఈ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు సున్నం బట్టీలు, జాగరవానిపాలెం నుండి పల్లవాని పాలెం రోడ్డు గుంతలు కప్పి రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్నట్లు తెలిపారు. దీంమతో ఆయా గ్రామాల ప్రజలు బలిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని కరక రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలని బుధవారం సర్పంచ్ వై.రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు బుచ్చయ్యపేటలో తహసీల్దార్ ఎం.లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్ 54లో రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని యన్నంశెట్టి నాయుడు, యన్నంశెట్టి సన్యాసిరావు, యాన్నంశెట్టి రాజు ఆక్రమించుకున్నారు. సదరు భూముల్లో అక్రమణలు తొలగించి కొంత భూమి గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణానికి, మిగిలిన భూమిని గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లామని, రెవెన్యూ అధికారులు దీనిపై సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని కోరారు. లేకుంటే ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న కరక గ్రామస్తులు

కష్టపడి పని చేస్తే గుర్తింపు : మంత్రి రవీంద్ర



గొంతిన శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి

ప్రజాశక్తి-కశింకోట : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టిడిపి కశింకోట మండల అధ్యక్షులుగా గొంతిన శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం బుధవారం స్థానిక ఎస్ఎస్ రిస్టాట్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షులుగా గొంతిన శ్రీనివసరావు, ఉపాధ్యక్షులుగా కలగ సోమేశ్వరరావు, సభ్యులుగా బుదిరెడ్డి గంగయ్య, చిటిమిరెడ్డి ఈశ్వరరావు, కన్నూరు వాసు, కుక్కల రమణ, మజ్జి నిరంజన్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర గవర కార్పరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము, టిడిపి నాయకులు ఉగ్గిని రమణమూర్తి, వేగి గోపికృష్ణ, పెంటకోట రాము, పెదపాటి కళ్యాణి, పంచదార్ల సూరిబాబు, ఉల్లింగల రమేష్, నైనంశెట్టి రమణరావు, కర్రి దుర్గినాయడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి-యలమంచిలి : వివిధ సమస్యలు వినతిపత్రాలు ఇచ్చిన అర్జీదారులను పదే పదే కార్యాలయాలకు తిప్పకుండా వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జనవాణి గ్రీవెన్స్ నిర్వహించారు. ఇందులో ప్రజల నుండి 50 విజ్ఞాపనలను ఎమ్మెల్యే విజయకుమార్ స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొండలరావు, జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును ఎమ్మెల్యే విజయకుమార్ పంపిణీ చేశారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన కె.అమ్మాజీకి రూ.3లక్షల 2వేలు అందజేశారు. కార్యక్రమంలో బొద్దపు శ్రీను, లాలం సోమునాయడు, ఊటకూటి రమేశ్, కొఠారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పంట అమ్ముకోకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : తన సాగులో ఉన్న భూముల్లో సాగు చేసిన సరుగుడు తోటను అమ్ముకోకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని కరక గ్రామానికి చెందిన ఎన్నం శెట్టి చెల్లయ్యమ్మ బుధవారం తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. పదేళ్ల క్రితం వేసుకున్న సరుగుడు తోటను కొట్టుకోవడానికి ప్రయత్నిస్తే గ్రామానికి చెందిన కొండపల్లి నాగ శేషు, దొండ రామ లక్ష్మి తదితరులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. సదరు భూమి ఆన్లైన్లో తన పేరున ఉందని, అయిఆన అడ్డుకుంటున్నారని, తనకు రక్షణ కల్పించాలని పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.

దిమిలిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని దిమిలి గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం వరి చేలు పొట్ట దశ, పూత దశలో ఉన్నందున మ్యాంకోజెబ్, కార్బన్డిజం ఏ2జిఎం లీటరు నీటిలో కలిపి, లేదా ప్రాపి కొనజోల్‌ఏ1ఎంఎల్ లీటరు నీటిలో కలిసి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సి.సుమంత, పి.విజేత, రాజ్ కుమార్, విఎ, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్ : స్థానిక మెయిన్ రోడ్‌లో యూనియన్ బ్యాంకులో బ్యాంకు 107వ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ ఖాతాదారులైన వంకాయల ఈశ్వర్‌రావు, ముప్పన సుబ్రహ్మణ్యంను బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజరు శోభనాద్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముప్పన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ మెయిన్ బ్రాంచ్ ఖాతాదారులకు మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగులు నానాజీ, రవికృష్ణ, ఏవిజె రాజు, హరికృష్ణ, శిరీష, భవానికుమారి, మాలతి, రాము, కృష్ణారావు, హారిక తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్‌పై పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం పెంటసీమ బోనంగి గ్రామంలో ఉన్న సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి.సూర్యనారాయణ రెడ్డిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఓ చిన్నారిపై అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. విద్యార్థి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరవాడ పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, సంబంధిత ఆధారాలు సేకరించిన తర్వాత చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తున్నట్లు సమాచారం. అయితే, కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉండటంతో పోలీసులు పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. 'విచారణ కొనసాగుతోంది. బాధితుల గోప్యత కాపాడే ఉద్దేశ్యంతో వివరాలు వెల్లడించడం సముచితం కాదు' అని సంబంధిత పోలీసు అధికారులు తెలిపారు. స్థానికులు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతకు సంబంధించి కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు నిర్లక్ష్యం చూపకూడదని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

పెట్టుబడుల రాకతో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ దేశ దేశాలు తిరిగి పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. బుధవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడుదారుల సమావేశాలు జరుగుతున్న సమయంలో జగన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు ఆందోళన చేయాలని సూచించడం శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఆలోచన చేస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు, సాలాపు నాయుడు, పిళ్ళా తారకేశ్వరరావు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో జశ్వంత్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న కండిపల్లి జశ్వంత్ బాక్సింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ నెల 11న జరిగిన అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీలలో జశంత్ 60 కేజీల విభాగంలో 3వ స్థానంలో నిలిచారు. ఈ మేరకు జశంత్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సత్యనారాయణ, గణితశాస్త్రం అధ్యాపకుడు ఎంవి.రామకృష్ణ బుధవారం అభినందించారు.


జశ్వంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని గొర్లివానిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనుల బుధవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని బీసీ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ ఫ్లాట్‌ఫారం, సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను ఆ గ్రామ సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "గ్రామాభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి రామారావు, మాజీ ఎంపీటీసీ గొర్లె శ్రీనివాస్, వైసిపి నాయకులు గొర్లి శ్రీనివాస్, రొంగలి నాయుడు, వార్డు సభ్యులు పైల అప్పారావు, పోలిరెడ్డి అప్పారావు, గొర్లె శివాజీ, అనకాపల్లి రామస్వామి, అనకాపల్లి అప్పారావు, గొర్లి అప్పలనాయుడు, బైలపూడి రాజు, గొర్లె అప్పారావు, ఎర్ర సన్యాసిరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపి అమ్మలు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలు

చోడవరం : ర్యాలీలో పాల్గొన్న అమర్‌నాథ్, వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి-చోడవరం

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యాన చోడవరం నియోజకవర్గ కేంద్రంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ దగ్గర నుండి కొత్తూరు జంక్షన్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈసందర్భంగా మాజీ మంత్రి, వైసిపి చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

అనకాపల్లి : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ ఆధ్వర్యాన ఆ పార్టీ కార్యాలయం నుంచి బెల్లం మార్కెట్, వన్ వే ట్రాఫిక్, పెరుగు బజారు, మెయిన్ రోడ్డు పోలీస్ స్టేషన్, నెహ్రూ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, పెద్దిశెట్టి గోవింద, మల్ల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అనకాపల్లి : ర్యాలీలో పాల్గొన్న భరత్‌కుమార్ తదితరులు

యలమంచిలి టౌన్ : వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యాన స్థానిక వైసిపి కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేడ ప్రసాద్, బోదేపు గోవిందరావు, కోన సంధ్య లచ్చన్న నాయుడు, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారామ్ పాల్గొన్నారు.

సబ్బవరం : పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లోని వైయస్ఆర్ విగ్రహం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డిటి అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గండి రవికుమార్, ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, కర్రి బాబు, బైలపూడి భగవాన్ జయరాం పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని భరణికం గ్రామంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, పార్టీ నాయకులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పిఎస్. రాజు, కోన రామారావు పాల్గొన్నారు.

నర్సీపట్నం : మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన పలువులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల : మాజీ ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యాన మాడుగులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ, పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన మెడికల్ విద్యను ప్రైవేటు చేతుల్లో పెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం, మాజీ ఎంపీపీ పెదబాబు, సర్పంచి కళావతి, జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, ఈర్లె అనురాధ పాల్గొన్నారు.

సీతమ్మధార : వైసిపి ప్రజాఉద్యమ ర్యాలీలో భాగంగా వైసిపి జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో గురుద్వార్ జంక్షన్ వద్ద నుండి సీతమ్మదార తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిటి త్రినాధరావుకు వినతిపత్రం అందజేశారు ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, రొంగలి జగన్నాథం, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, సతీష్ వర్మ పాల్గొన్నారు.

భీమునిపట్నం : భీమిలి పాత బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డిటి ప్రసాదరావుకు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో కలిసి నియోజక వర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు.

పద్మనాభం : వైసిపి ప్రజాఉద్యమ ర్యాలీకి పద్మనాభం నుంచి తగరపువలస వరకు ఎంపిపి కె. రాంబాబు మండల పార్టీ అధ్యక్షులు కె. లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బైక్‌లపై తరలివెళ్లారు.

ఆరిలోవ : వైసిపి తూర్పు నిసమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో జాతీయరహదారి విమ్స్ ప్రధాన ద్వారం నుంచి చినగదిలి తహసిల్దారు కార్యాలయానికి వైసిపి శ్రేణులు నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పేర్ల విజయచందర్, అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ :. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యాన ఎవిఎన్ కళాశాల డౌన్ నుంచి పూర్ణా మార్కెట్ మీదుగా టర్నర్ చౌల్ట్రీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహారాణి పేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ, దొడ్డి రామానంద్, సనపల భరత్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు

కాలువ నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

శరవేగంగా కాలువ నిర్మాణం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఆర్‌వై అగ్రహారం గ్రామపంచాయతీ శివారు ఉగ్గినివలస గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో ఉప సర్పంచ్ లెక్కల అచ్చిబాబు ఆధ్వర్యంలో కాలువ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా అచ్చిబాబు మాట్లాడుతూ తమ గ్రామంలో జెడ్‌పి నిధులతో పాటు ఎన్ఆర్ఇజిఎస్, గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో అవసరం ఉన్నచోట కాలువలు, సీసీ రోడ్లు, నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.

'మన డబ్బులు-మన లెక్కలు' పై శిక్షణ

ప్రజాశక్తి-దేవరపల్లి : స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో బుధవారం, ఎంపీపీ,చింతల బుల్లి లక్ష్మీ అధ్యక్షతన ఈ -నారీలకు "మన డబ్బులు మన లెక్కలు"పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ -నారీలుతో మన పొదుపులు తెలియాలంటే మన డబ్బులు మన లెక్కలు తెలియాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ప్రభాకర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రుక్మిణి దేవి, సిసిలు, వివోఏలు పీనారీలు పాల్గొన్నారు.

విఆర్ఒకు 26 వరకు రిమాండ్

దేవరపల్లి : రైతు నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు మంగళవారం పట్టుబడిన ఎం.అలమండ వీఆర్వో, చుక్క సూర్యనారాయణకు ఎసిపి న్యాయస్థానం ఈ నెల 26వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ఈ విషయాన్ని ఏసీబీ డిఎస్‌పి బివిఎస్ఎస్ రమణమూర్తి బుధవారం సాయంత్రం విలేకరులకు తెలియజేశారు. నాయిస్థానం ఆదేశాల మేరకు వీఆర్వోని కేంద్ర కారాగానికి అప్పగించామని, దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గవరపాలెం శ్రీభోగలింగేశ్వర దేవస్థానంలో బుధవారం కార్తీక మాసం సందర్భంగా రిటైర్డ్ లెక్చరర్ ఎంఆర్‌జి కుమార్జి సూర్యనారాయణ దంపతులు చలి తీవ్రతను గమనించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా స్వామివారికి పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్న అనంతరం 20 మంది దుప్పలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు దూలం సత్యవతి, ఎలమంచిలి బంగారు రాజు, భక్తులు కాండ్రేగుల శివ, కాండ్రేగుల వెంకట సూరి, దేవస్థాన గుమస్తా మల్ల రామ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి అంబలం పూజ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయతీ పరిధి రావలమ్మపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి అభయాంజనేయ స్వామి అంబలం పూజా కార్యక్రమం లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకట్రావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం గంగవరం గ్రామానికి చెందిన గురుస్వామి నూకరాజు స్వామి ఆధ్వర్యంలో చొక్కాకుల వెంకటరావు లక్ష్మి దంపతులు, చొక్కాకుల అనిల్ దంపతులు ఆంజనేయస్వామి విగ్రహానికి పంచామృతాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇందులో వందలాదిమంది అభయ ఆంజనేయ స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చొక్కాకుల గోవింద్ జ్యోతి దంపతులు, గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాసరావు, గండి రవికుమార్, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

అంబలం పూజలో పాల్గొన్న చొక్కాకుల కుటుంబ సభ్యులు

పిచ్చి కుక్క దాడిలో 20 మందికి గాయాలు

గాయపడిన 10 పశువులు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం, వడ్డాదిలో బుధవారం ఉదయం ఒక పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. పిచ్చికుక్క దాడిలో 20 మంది గాయపడ్డారు. 10 పశువులు గాయపడ్డాయి. టి.ధనశ్రీ, ఎం.నాగదేవ్, పి.వెంకటరమణ, ఎ.సత్యవతి తదితరులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో 10 మందిని వడ్డాది పిహెచ్‌సికి, 10 మందిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. స్థానిక పీహెచ్సీలో డాక్టర్ రమ్యదుర్గ వైద్యం అందించారు. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారిలో చిన్నారులు, వృద్ధులే ఎక్కువగా ఉన్నారు. గాయపడిన పశువులకు పశువైద్యాధికారి డాక్టర్ పి.మాధవి వైద్య సేవలు అందించారు. పిచ్చి కుక్క స్వైర విహారంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో కుక్కలను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

బిసి హాస్టల్ అభివృద్ధికి రూ.26 లక్షలతో ప్రతిపాదనలు

ప్రజాశక్తి కథనానికి స్పందించిన ఎఎస్‌డబ్ల్యుఒ శ్రీదేవి

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట బిసి బాలుర వసతి గృహంలో అభివృద్ధి పనులకు రూ.26 లక్షలతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించినట్లు అనకాపల్లి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి శ్రీదేవి తెలిపారు. 'సమస్యలతో సతమతం' శీర్షికన ప్రజాశక్తిలో మంగళవారం ప్రచురించిన కథనానికి ఆమె స్పందించిన ఆమె హాస్టల్ సందర్శించి పరిశీలించారు. హాస్టల్లో బాత్ రూమ్ తలుపులు, ప్రహరీ నిర్మాణం, ఇతర వసతుల నిమిత్తం ఈ ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. హాస్టల్‌లో ఖాళీల భర్తీకి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కుక్‌గా బి.దుర్గ, వాచ్‌మెన్‌గా తిర్రి సన్యాసిరావును నియమించినట్లు తెలిపారు. ఆమె వెంట ఇన్‌ఛార్జి వార్డన్ నారాయణరావు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎఎస్‌డబ్ల్యుఒ శ్రీదేవి

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి అనిత

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండల కేంద్రంలోని అలివేలు పద్మావతి సమేత శ్రీవైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు అమలకంటి అబద్దం, వినోద్ రాజు, తుంపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, సోమిరెడ్డి రాజు, కొనతల శ్రీను పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్చేందుకు కృషి

దేవరాపల్లి : బడి బయట పిల్లలు తిరిగి పాఠశాలల్లో చేర్పించే లక్ష్యంతో కషి చేస్తున్నట్లు సిఆర్పీ పూడి వెంకట్రావు అన్నారు. మండలంలోని వాలాబు గ్రామానికి చెందిన టి.లావణ్య అనే బాలిక ఏడాది నుంచి పాఠశాలకు వెళ్లడం లేదని కెజిబివి ప్రిన్సిపల్ ద్వారా సమాచారం అందుకున్న ఆయన బుధవారం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలిక పాఠశాలకు తిరిగి రావడానికి తల్లిదండ్రుల నుండి సమ్మతి పత్రం కూడా పొందారు.

పాఠశాలలో ప్రవేశానికి అంగీకార పత్రం తీసుకుంటున్న దృశ్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి రామునాయుడు మృతి



ప్రజాశక్తి-గొలుగొండ : సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు(53) బుధవారం అనారోగ్యాన్ని తట్టుకోలేక గడ్డి మందు తాగి మృతి చెందారు. గొలుగొండ మండలంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన ఆయన మృతి తీరనిలోటని ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. మండలంలో చోద్యం గ్రామానికి చెందిన ఆయన గత కొంతకాలం నుంచి నర్సీపట్నంలో కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఆయనకున్న అనారోగ్యం కారణంగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న ఆయన సన్నిహితులు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్న సమయంలో మృతి చెందారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు నర్సీపట్నం టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్వగ్రామంలో రామునాయుడు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే రామనాయుడు అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సిపిఎం, సిపిఐ నేతల సంతాపం

అనకాపల్లి : సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయడు మరణం మరణం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, సిపిఐ అనకాపల్లి జోనల్ సమితి నాయకులు వేర్వేరు ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రామునాయుడు వ్యవసాయ కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. రామునాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విశాఖ కలెక్టరేట్ : సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మృతిపట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యుడు జెవి.సత్యనారాయణమూర్తి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. రామునాయుడు మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు, రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు, మరుపిళ్ల పైడిరాజు, విశాఖ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్.కె రహిమాన్ సంతాపం తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గొలుగొండ:ఈ నెల 14 నుంచి గొలుగొండ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని గ్రంథాలయాధికారి వరలక్ష్మీ తెలిపారు. 14న చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేస్తామన్నారు. అనంతరం 4, 5 తరగతుల విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్ గేమ్స్, 15న పుస్తక ప్రదర్శన, చిత్రలేఖన పోటీలు, 16న అయ్యంకి వెంకటరమణ, పాతూరి నాగభూషణం, గాడిచర్ల సర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథ్‌కు నివాళి, అనంతరం క్విజ్ పోటీలు, 17న వ్యాసరచన, 18న చదరంగం పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ జయంతి, 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ, విజేతలకు బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

చోడవరం:చోడవరం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గ్రంథాలయ అధికారులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో చోడవరం గ్రంధాలయ ఇన్‌ఛార్జి అధకారి ఎంఎస్ఎల్.జోగేశ్వరి, తుమ్మపాల లైబ్రేరియన్ పద్మావతి, రిటైర్డ్ లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి వి.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన, 16న సభ్యత్వ నమోదు, 17న 3, 4, 5 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, 18న మెగా టాలెంట్ టెస్ట్, 6, 7, 8 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19 డిబేట్ పోటీలు 20న వారోత్సవాలు ముగింపు, విజేతలకు బహుమతుల ప్రదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20 వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి కే.జగన్నాథం బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

సీతమ్మధార. : ఈనెల 14 నుంచి 20 వరకు విశాఖపట్నం పౌరగ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం కార్యదర్శి డిఎస్ వర్మ తెలిపారు 14న, గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సమావేశం, క్విజ్ పోటీలు, 'బాల సాహిత్య సమీక్ష', 15న సాయంత్రం 'వినోదవల్లరి'లో ఐదు కామెడీ క్లబ్‌లు, 16న ఉదయం మియావకి స్టోరీ టైమ్, .'సిరివెన్నెల సినీయేతర సాహిత్యం"పై కార్యక్రమం, 17న కవిత్వం, నవల, కథానిక, నాటకం వంటి అంశాలపై రచయితలతో ఇష్టాగోష్ఠి, 18న శాఖపట్నం చరిత్ర, సాహిత్య కళారంగాలు, పరిశ్రమలు, రాజకీయాలు, ఇతర అంశాలతో కూడిన.విశాఖ వైశిష్ట్యం క్విజ్ పోటీ, 19న గ్రంథాలయం – పుస్తక పఠనం.అంశంపై 'కవి సమ్మేళనం, 20న సినీ సంగీత విభావరితో కార్యక్రమాలు ముగుస్తాయి.

ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వెళ్లేందుకు.. ప్రయాణికుల పాట్లు

ప్రజాశక్తి- నర్సీపట్నం:నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కాంప్లెక్స్ కి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కాంప్లెక్స్ కు వెళ్లే మార్గం వద్ద కాలువ పై ఏర్పాటు చేసిన సిమెంటు పలకలు విరిగి పోవడంతో వాటిని తొలగించారు. తొలగించిన కాలువ పక్కనుంచి విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకల సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో మరింత ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కాంప్లెక్స్ కు వెళ్లే దారిలో పలకలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారులదని ఆర్టిసి అధికారులు చెబుతున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో గడిచిన ఏడాది కాలంగా విరిగిన పలకల పైన నుండి రాకపోకలు సాగించేవారు. ఇటీవల పలకలు తొలగించి వదిలేసారు. పక్కనుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు, అధికారులు మరి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పట్టణంలో పలువురు అధికారుల పనితీరుపై చర్చించుకుంటున్నారు, సమస్యను త్వరితగతను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

పగిలిన పలకపై వెళుతున్న విద్యార్థులు

మహిళలకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంటర్ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంపై మండల పరిధిలో ఉన్న స్వయం సహాయక గ్రూపులో ఉన్న మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం హక్దర్శక్ ఎంపవర్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో డిబిఎస్ ఫౌండేషన్ సహకారంతో 60 మంది సభ్యులకు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకులు ఇచ్చే రుణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కే.ఉషాదేవి, హక్దర్షక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి.నాగరాజు, సిసిలు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు

గోల్డెన్ స్టార్ మెరిట్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు బిగ్ హెల్పర్ ఎడ్యుకేషన్ సంస్థ గోల్డెన్ స్టార్ మెరిట్ అవార్డులను ప్రధానం చేసింది. బుధవారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా పాఠశాలను సందర్శించారు. సంస్థ తరపున పాఠశాల విద్యార్థులకు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. గొడిచెర్ల పాఠశాలలో 15 మంది విద్యార్థులను గుర్తించి వారికి, 2004 లో వారిని దత్తత తీసుకుని వారికి అవసరమైన సామగ్రిని సంస్థ తరపున అందిస్తున్నారు. విద్యార్థులకు బుక్స్, విద్యా సామాగ్రి తో పాటు సబ్బులు తదితర సామగ్రిని అందజేశారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ప్రతి కనబరిచిన విద్యార్థులకు తరగతికి పది మంది చొప్పున 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి గోల్డెన్ స్టార్ మెరిట్ అవార్డులు ప్రధానం చేశారు. ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా సందర్శించి, 50 విద్యార్థులకు గోల్డెన్ స్టార్ మెరిట్ అవార్డులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో బిగ్ హెల్ప్ సంస్థ జోనల్ డైరెక్టర్ కోడి శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ రామకష్ణ, అవార్డ్స్ డైరెక్టర్ నాగార్జున, హెచ్చం నాగన్న దొర, సత్య కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో సంస్థ చైర్మన్, ఉపాధ్యాయులు

బాధితులకు చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే బండారు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరితే ఆ కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మాడుగుల పంచాయతీ గృహంలో మాడుగుల మండలానికి సంబంధించి 13 మందికి గాను 6,40,695 రూపాయలు చీడికాడ 3 కి 1,00,000 రూపాయలు దేవరాపల్లి 7 మందికి 5,66,942 రూపాయలు,కె కోటపాడు 7 మందికి గాను 3,17,443 రూపాయలు నాలుగు మండలాలకు సంబంధించి 16,25,080 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

వేంపాడులో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో వేంపాడు సచివాలయాన్ని ఎంపీడీవో బి చైతన్య బుధవారం సందర్శించారు.సిబ్బంది అటెండెన్స్ తనిఖీ చేసారు. కౌశల్యం సర్వే , ఈ సర్వీసులు, సిటిజన్ ఈ కేవైసీ, చిల్డ్రన్ విత్‌ఔట్ ఆధార్ కార్డ్స్ గురించి పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీను, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మి కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటా తడి పొడి చెత్తను సేకరించి, సంపద తయారీ కేంద్రానికి తరలించి సంపద సృష్టించుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సత్కరిస్తున్న టిడిపి నాయకులు

చిట్టిబాబుకు సత్కారం

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబును బుధవారం ఘనంగా సత్కరించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నక్కపల్లి పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి, పుష్పగుచ్చలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలు బాబు, నెల్లిపూడి సర్పంచ్ సురేష్ వర్మ, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు ఫాతిమా మున్నిషా బేగం,పీఏసీఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, శ్రీనివాసరావు, నాయకులు పుణ్యమంతుల బాబ్జి పాల్గొన్నారు.

చేప పిల్లలను విడుదల చేస్తున్న స్పీకర్, కలెక్టర్

తాండవ రిజర్వాయర్ అభివృద్ధికి కృషి

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి నాతవరం:తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. తాండవ రిజర్వాయర్‌లో 10 లక్షల చేప పిల్లలను బుధవారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి విడుదల చేశారు. రైతులు, మత్స్యకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు పాకలపాడు, కోటవురట్ల, కోటనందూరు, తుని వరకు రైతాంగం ఈ రిజర్వాయర్‌పై ఆధారపడి ఉందన్నారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్ కమిటీ సభ్యులు రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాతవరం నుండి తాండవ వరకు ఉన్న ఇరిగేషన్ రోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రోడ్డును ఆర్‌అండ్‌బీ శాఖకు బదిలీ చేయించానని, రూ. 6.36 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

విఎంఆర్‌డిఎ చైర్మన్‌ను కలిసిన ఉండవల్లి

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్‌ను రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నగర పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విఎంఆర్‌డిఎ చైర్మన్ వివరించారు. ఎస్‌సి సామాజిక వర్గానికి సంబంధించి చేపడుతున్న పలు అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఈతలపాక సుజాత, నాగ భూషణ్, ఎస్‌ఇ కార్పొరేషన్ ఈడి సత్యపద్మ, సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి దక్షిణ క్లస్టర్

ఇన్‌ఛార్జి, వార్డు అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : టిడిపి దక్షిణ నియోజవర్గం వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి, వార్డు అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఒకటో నెంబర్ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా షేక్ జుబేర్, కో-క్లస్టర్ ఓంకార్ సాయి విశాల్, 2వ నెంబర్ క్లస్టర్ దాసన్న సత్యనారాయణ, కో క్లస్టర్ మండపాటి వెంకట సత్య భవాని, 3వ నెంబర్ క్లస్టర్ పుక్కల రాజేశ్వరి, కో క్లస్టర్ వేణు యానగి, 4వ నెంబర్ క్లస్టర్ విల్లూరి తిరుమల దేవి, కో క్లస్టర్ బంటుపల్లి శ్రీనివాసరావు, 5వ నెంబర్ క్లస్టర్ విల్లూరి భాస్కరరావు, కో క్లస్టర్ మున్నం బాలాజీ, 6వ నెంబర్ క్లస్టర్ వాసుపల్లి దానయ్య, కో క్లస్టర్ ఎం.సునీత, 7వ నెంబర్ క్లస్టర్ కేదారి లక్ష్మి, కో క్లస్టర్ పెనుమల్ల వెంకట రామారెడ్డి, 8వ నెంబర్ క్లస్టర్ బంగారు రవిశంకర్, కో క్లస్టర్ కొండ చిన్న, 9వ నంబర్ క్లస్టర్ పోలిపల్లి జ్యోతి, కో క్లస్టర్ పెంటపల్లి సత్యనారాయణ, 10వ నెంబర్ క్లస్టర్ ఉరికిటి నారాయణ రావు, వెంకటేశ్వర్లు కో క్లస్టర్ రావి వెంకటేశ్వర్లు, 11వ నెంబర్ క్లస్టర్ వానపల్లి గాయత్రి ఫణి కుమారి, కో క్లస్టర్ పల్లా నగేష్, 12వ నెంబర్ క్లస్టర్ గొలగాని వీరారావు, కో క్లస్టర్ పీతల పోలరావు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

వార్డు అధ్యక్షులుగా ...

27వ వార్డు అధ్యక్షుడిగా అల్లూరి సత్యనారాయణరెడ్డి, 29వ వార్డుకు కందిపిల్లి సతీష్ కుమార్, 30వ వార్డుకు డోకర రమణ, 31 వార్డుకు బత్తిన వెంకట సత్య నవీన్, 32వ వార్డుకు దాసరి దుర్గారెడ్డి, 33వ వార్డుకు కర్రి నీలకంఠంరావు, 34వ వార్డుకు వాసుపల్లి రామ్‌కుమార్, 35వ వార్డుకు బుచ్చా రామురెడ్డి, 36వ వార్డుకు కోడూరు శివయ్య, 37వ వార్డుకు పిల్ల తాతయ్యలు, 38వ వార్డుకు మజ్జి త్రినాధరావు, 39వ వార్డుకు మైలపల్లి శ్రీనివాసరావు, 41వ వార్డుకు ఐతి మధుబాబు అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

కలుషిత నీటితో రోగాలు

సిపిఎం, గిరిజనుల నిరసన

ప్రజాశక్తి -మాడుగుల:మండలంలోని అవురువాడ పంచాయతీలో చిన్న గొర్రెగెడ్డ రెవిన్యూ పరిధిలో చిన్న గొర్రెగెడ్డ గ్రామంలో ఆదివాసి గిరిజనులు బోర్ల నుండి వస్తున్న కలుషిత నీటి బాటిళ్లను చూపిస్తూ బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు భవాని, గిరిజనులు మాట్లాడుతూ, గ్రామం చుట్టూ పాలరాతి గ్రానైట్ క్వారీలు ఉన్నాయన్నారు. ఈ క్వారీల ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు అవుతున్నా. డెవలప్మెంట్ మినరల్ ఫండ్ సిఎస్ ఆర్ నిధులు గిరిజన ప్రాంతంలో ఎక్కడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. గ్రామంలో రెండు బోర్ల నుండి తాగు నీరు కూడ కలుషితం గానే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు తాగడంతో తరచూ అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోయారు. అధికారులు వచ్చి కమ్యూనిటీ హాల్ కడతాం, మెడికల్ క్యాంపులు పెడతాం, రోడ్డుపక్కల మొక్కలు పెంచుతాం అని చెప్పడమే గాని ఒక్క పని కూడా చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారి యంత్రాంగం చర్యలు చేపట్టి గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు సౌకర్యం కల్పించాలని వేడుకున్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలుషితం నీటి వాటర్ బాటిల్లో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటితో నినాదాలు చేస్తున్న నేతలు, గిరిజనులు

వంటా వార్పుతో మత్స్యకారుల నిరసన

ప్రజాశక్తి -నక్కపల్లి:బల్క్ డ్రగ్ రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు.మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు బుధవారం నాటికి 60వ రోజుకు చేరుకుంది. శిబిరం వద్ద మత్స్యకారులు వంటా వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలియజేశారు. శిబిరం వద్దే మత్స్యకారులు భోజనాలు చేశారు. వేటకు వెళితే గాని పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ, ఆకలి కేకలతో ఆందోళన కొనసాగిస్తున్నామన్నారు.

60 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ జీవితాలు సర్వనాశనం అవుతాయని, తమ ఉపాధి,ఉనికికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. తమ జీవన విధానాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని బల్క్ డ్రగ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పిక్కి తాతీలు, గోసల సోమేశ్వరరావు, కోడ కాశీరావు, పి రామ్ చరణ్, చేపల సోమేశ్, కె కాశీ, పి.సన్యాసిరావు, బి.నూకమ్మ పాల్గొన్నారు.

శిబిరం వద్ద భోజనాలు చేస్తున్న మత్స్యకారులు

'సంతాన ప్రాప్తిరస్తు' చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : హీరో విక్రాంత్ , హీరోయిన్ చాందినీ చౌదరి జంటగా నటించిన నూతన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బుధవారం విశాఖపట్నంలో సందడి చేసింది. మధుర ఎంటర్ టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందని హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ చౌదరి విశ్వాసం వ్యక్తం చేశారు. హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ, "సంతాన సమస్య అనేది నేటి సమాజంలో చర్చించాల్సిన కథ అని తెలిపారు. ఇదివరకు ఇన్ ఫెర్టిలిటీ సమస్యను కేవలం అమ్మాయిలదే అనేవారు కానీ, ఈ సినిమాలో మొదటిసారిగా 'మేల్ ఫెర్టిలిటీ ఇష్యూ'ను ప్రధానంగా చూపించడం కొత్తగా అనిపించిందని పేర్కొన్నారు.

2029 నాటికి పేదలందరికీ పక్కా ఇళ్లు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం పరిధిలోని 24వ వార్డులో పేదలకు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణతో కలిసి బుధవారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి తాళాన్ని, ఇంటి పట్టాను మహిళల చేతికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో స్థలం కొరత కారణంగా జి ప్లస్ త్రీ విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదలకు అందిస్తున్నామన్నారు. సొంత స్థలం ఉన్నవారు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. 2014-19 మధ్య చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఇంటి పట్టాల పేరుతో భూసేకరణ చేసి సుమారు 7500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. 2029 నాటికి 2 కోట్ల మందికి సొంత ఇళ్లను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, టిపిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నేత దాడి రత్నాకర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వై.శ్రీనివాస్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఆర్డీవో షేక్ ఆయిషా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సామూహిక గృహాల ప్రవేశాలు

మాడుగుల : పేదవారికి సొంత ఇంటి కళ నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు నడుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని పోతనపూడి అగ్రహారం పంచాయతీ పరిధిలో కొండయ్యపాలెం, పెంటయ్యపాలెంలో బుధవారం సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు సన్యాసిరావు. తెలుగు యువత అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉండూరు దేముడు, నాయన సత్యనారాయణ, సర్పంచి కోరుకొండ భవాని సాంబమూర్తి, గృని ర్మాణ శాఖ అధికారి నాయుడు పాల్గొన్నారు.

ఇంటి పట్టా పత్రాలు అందజేస్తున్న మంత్రి రవీంద్ర, జెసి జాహ్నవి తదితరులు

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసే పశువుల ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామ్మోహన్‌రావు అన్నారు. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో బుధవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో గవరపాలెం పశువైద్యాధికారి డాక్టర్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రావు మాట్లాడుతూ పశువులకు పునరుత్పత్తి యాజమాన్య పద్ధతులు, లింగనిర్ధారణ పశు వీర్యం వినియోగం పైన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రామారావు, డాక్టర్ సౌజన్య, తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, నీటి సంఘం చైర్మన్ పీలా సీతారామ్, పి.బలరాం, పీలా బుజ్జి, సిబ్బంది కుమారి, వెంకట్, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ పరీక్షలు చేస్తున్న పశు వైద్య సిబ్బంది